నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట
బుధవారం 30, జూలై 2025 పేజీలు - 8




# కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు





- సాగర్ డ్యాం క్రస్ట్ గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేసిన మంత్రులు
- తెరుచుకున్న సాగర్ డ్యాం గేట్లు
- సాగర్‌కు ఇన్‌ఫ్లో 2. 28 లక్షల క్యూసెక్కులు
- ఔట్ ఫ్లో ఒక లక్ష 18 వేల క్యూసెక్కులు
- సాగర్ ప్రాజెక్టు వద్ద సందర్శకుల సందడి



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎగువ భాగంలో భారీగా కురుస్తున్న వర్షాలతో పై భాగం లోని ప్రాజెక్టులన్ని పూర్తిస్థాయిలో నుండి దిగువకు నీటి విడుదల కొనసాగుతుంది. దీంతో మంగళవారం ఉదయం సమయానికి నాగార్జున సాగర్ జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టానికి చేరుకుంది. ఇదే పద్యంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను ఐదు అడుగుల మేరకు ఎత్తి 14 గేట్లను తెలంగాణ రాష్ట్ర మంత్రులు నల్లమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డిలు వరుసగా బటన్ నొక్కి నీటిని దిగువకు విడుదల చేశారు. ముందుగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు పై భాగంలో పవిత్ర కృష్ణమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వాయనం సమర్పించి పసుపు, కుంకుమ, సారే, నూతన పట్టు వస్త్రాలను సమర్పించి నీటి విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టు వద్ద వరద ఉధృతి భారీగా కొనసాగుతుంది. ఇన్‌ఫ్లోగా 2,28,900 క్యూసెక్కుల వరద నీరు వచ్చి ప్రాజెక్టులో చేరుతుంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి మొత్తం అవుట్ లోగా ఒక లక్ష 18 వేల క్యూసెక్కుల నీరు కిందికి విడుదల జరుగుతుంది. ప్రస్తుతం నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం 590 అడుగులకు గాను 586.90 అడుగులుగా ఉంది పూర్తిస్థాయి నీటిమట్టం 312 టీఎంసీలకు గాను ప్రస్తుతం 306 టీఎంసీల నీరు నిలువ ఉంది. 18 సంవత్సరాల తర్వాత తొలిసారి జూలై మాసంలో నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఈ నీటి విడుదల కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తోపాటు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

***సాగర్ జలాశయం వద్ద పర్యాటకుల సందడి...***

నాగార్జునసాగర్ ప్రాజెక్టు 14 గేట్లను ఐదు అడుగుల మేరకు ఎత్తి దిగువకు నీటి విడుదల జరుగుతుండడంతో ఈ దృశ్యాలను కనులారా వీక్షించడానికి వివిధ ప్రాంతాల నుండి మంగళవారం ఉదయం నుండి పర్యాటకుల సందడితో సాగర్ పరిసరాలు కలకలాడుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర మంత్రులు ఒక్కొక్క బటన్ నొక్కి ఒక్కొక్క గేటు ఓపెన్ అవుతుండటంతో మొత్తం 14 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల కొనసాగుతుండటంతో పర్యాటకులు ఉత్సాహంగా నా దృశ్యాలను కనులారా వీక్షిస్తూ తమ సెల్ ఫోన్లలో, కెమెరాలలో ఈ దృశ్యాలను భద్రపరుస్తూ కేరింతలు కొడుతున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిసరాలలో ఎలాంటి ట్రాఫిక్ జామ్ కాకుండా నాగార్జునసాగర్ సిఐ శ్రీనివాస్‌నాయక్ విజయపురి టౌన్, ఎస్ఐ ముత్తయ్య ముందస్తుతో తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మిగతా 3లో

# బీసీలకే నల్లగొండ 'డి సి సి'...?

- జిల్లాలో ఎమ్మెల్యేలు, ఎంపీలు రెడ్లే
- బీసీ రిజర్వేషన్ పాటిస్తే డిసిసి బీసీలకే...!
- స్థానిక ఎన్నికలకు ముందే డిసిసి ప్రకటించాలని పలువురి డిమాండ్



**నల్గొండ జిల్లా బ్యూరో**

నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే బీసీలకు కేటాయించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. జిల్లాలోని ఆరుగురు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారే ఉన్నందున డిసిసి అధ్యక్ష పదవి బీసీలకు ఇస్తే పార్టీ పరంగా మేలు జరుగుతుందని పలువురు సీనియర్ నాయకులు భావిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వం ప్రకటిస్తున్నట్లుగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే ప్రయత్నంలో భాగంగా జిల్లాలో డిసిసి అధ్యక్ష పదవి కూడా బీసీ వర్గానికి కేటాయించాలని జిల్లాలోని బీసీ కాంగ్రెస్ నాయకులు అధిష్టానాన్ని కోరుతున్నారు. ఇటీవల పీసీసీ ప్రకటించిన రాష్ట్ర కార్యవర్గంలో బీసీ వర్గానికి ఎలాంటి పదవులు రాలేదు. గతంలో ఎస్టీ వర్గానికి చెందిన ప్రస్తుత ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌కు డిసిసి అధ్యక్ష పదవి కట్టబెట్టిన విషయం తెలిసింది. ప్రభుత్వం బీసీలపై చూపిస్తున్న 42 శాతం రిజర్వేషన్ను బీసీలకు కేటాయిస్తే కాంగ్రెస్ పార్టీ బీసీలకు పెద్దపీట వేసినట్లు అవుతుంది. డిసిసి అధ్యక్ష పదవి కన్నా ముందు గ్రామ, మండల, బ్లాక్ కాంగ్రెస్ కమిటీలను నియమించాల్సి ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంతో నల్గొండ డిసిసి అధ్యక్ష పదవి బీసీ వర్గాలకు చెందిన వారికి వస్తుందని జిల్లాలోని ఆశావాహులు ఎదురు చూస్తున్నారు. అయితే రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ జిల్లా ఇన్చార్జిలను ఈనెల 30వ తేదీ వరకు పదవులను భర్తీ చేయాలని ఆదేశించిన సంగతి తెలిసింది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల ను కోర్టు ఆదేశాల మేరకు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి చర్చించి నప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న రిజర్వేషన్ల ప్రక్రియ మిగతా 3లో

# రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియ : మంత్రి ఉత్తమ్





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం భువనగిరి నియోజకవర్గ పరిధిలోని పోచంపల్లి మండల కేంద్రం లోనీ బాలాజీ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మంత్రి మాట్లడుతూ అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతినెల ఒక్కొక్కరికి 6 కేజీల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, తాము దారిద్ర రేఖకు దిగువనున్న అందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించి రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం జరుగుతుందని గతంలో భువనగిరి నియోజకవర్గంలోని 70,265 కార్డులు ఉండేవని కొత్తగా 6166 కార్డులు ఇచ్చామని తెలిపారు.రేషన్ కార్డ్ యూనిట్స్ 19164, నెంబర్ ఆడిషన్స్ 22034, మొత్తం యూనిట్స్ 41198 అని తెలిపారు. భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. భూనాది కాల్వ, ధర్మారెడ్డి కాల్వ, పిల్లాయిపల్లి కాల్వ పనులు జరుగుతున్నాయన్నారు. ఇంకా మిగిలిపోయిన కాలువలకు భూసేకరణ ఎంత త్వరగా చేస్తే అంత త్వరగా నిధులు అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 ఏండ్ల పాటు పేద వారి పై దృష్టి పెట్టలేదని ప్రజాపాలన పేదల ప్రభుత్వం వచ్చాక ప్రతి పేద వారు కడుపు నిండా అన్నం తినాలనే గొప్ప లక్ష్యంతో ఇందిరమ్మ రాజ్యంలో నూతన రేషన్ కార్డుల ద్వారా ప్రతి లబ్ధిదారుకు నెలకు 6 కిలోల చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు పేదవారికి అందుతున్నాయని అన్నారు. అర్హులం దరికీ రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా మహిళలు మిగతా 3లో

# నూతన ప్రెస్‌క్లబ్ కమిటీ ఎన్నిక


అధ్యక్షులు, సంగేపు ఉపేందర్


కార్యదర్శి, లింగంపల్లి నాగబాబు

మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు అలుగుబెల్లి వెంకటరెడ్డి, గౌరవ సలహాదారులు కాంచాని కృష్ణమూర్తి, ఆధ్వర్యంలో అధ్యక్షులుగా సంగేపు ఉపేందర్, ఉపాధ్యక్షులుగా అనంతుల వెంకట్రామ నరసయ్య (కృష్ణ), ప్రధాన కార్యదర్శిగా లింగంపల్లి నాగబాబు, కోశాధికారి సుంకరి సతీష్, సహాయ కార్యదర్శిగా బంగారపు శ్రీను, టి.సందీప్, పాతకోట్ల నాగరాజు, తోకల సైదులు, కార్యవర్గ సభ్యులుగా పాముల రాఘవేందర్, ఎస్.కె.నాగుల్ మీరా, అనంతల శ్రీను, రాయల సతీష్, ఎం శ్రీను, ఎం.రవిలను ఎన్నుకున్నారు.

# చేయూత పెన్షన్, దారుల జిల్లా సన్నాకసభను జయప్రదం చేయండి

## - పాతకోట్ల నాగరాజు మాదిగ



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ మాట్లాడుతూ ఆగస్టు ఒకటో తేదీన హుజూర్నగర్ కేంద్రంలో జరిగే చేయూతపెన్షన్ దారుల జిల్లాసన్నాక సభను విజయవంతం చేయాలని, పిలుపునిచ్చారు. ఈ సభకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని కావున వితంతువులు ఒంటరి మహిళలు ఆసరా పెన్షన్ దారులు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలకు 4000/ రూపాయలు వికలాంగులకు 6000/ రూపాయలు పూర్తిగా అంగవైకల్యం కలిగిన వారికి 15 వేల రూపాయలు పెన్షన్, పెంచాలని ఆగస్టు 13న హైదరాబాదులో జరిగే వికలాంగుల ఆసరా పింఛన్ మహాగర్జన సభను జయప్రదం చేయుట కొరకే ఆగస్టు 1న హుజూర్‌నగర్‌లో వికలాంగుల చేయూత ఆసరా పెన్షన్ మహాసభ జరుగుతుందని, వారు తెలిపారు. ఈ యొక్క సన్నాక సభను అత్యధిక జనాభా పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు.

# గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంచి అవకాశం

## స్థానిక ఎంపీడీవో లెంకల గీత రెడ్డి



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : గ్రామాలలో గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంచి అవకాశం అని, ఈ అవకాశాన్ని నిరుపేద కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని, స్థానిక ఎంపీడీవో లెంకల గీత రెడ్డి అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో 141 ఇండ్లకు గాను 70 ఇండ్ల పనులు నడుస్తున్నట్లు తెలిపారు. మిగతావారు కూడా త్వరలో ముగ్గు పోసుకొని ఇండ్ల పనులను ప్రారంభించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ శ్రీరాములు, ఎంపీఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ నరేష్, జూనియర్ అసిస్టెంట్ సంతోష్, పంచాయతీ కార్యదర్శి ఒగ్గు మధు, కరోబార్ పలుగుల ప్రశాంతి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పెన్షనర్స్ భవనంలో సామూహికంగా జన్మదిన వేడుకలు



కోదాడ, మేజర్‌న్యూస్ : విశ్రాంత ఉద్యోగులు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య, కోదాడ పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు అన్నారు. జులై నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల జన్మదిన వేడుకలను సామూహికంగా మంగళవారం సంఘ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిటైర్ అయిన తర్వాత ఇంటి వద్ద ఒంటరిగా గడపకుండా ప్రతిరోజు సంఘ కార్యాలయానికి వచ్చి ఆట, పాటలతో సంతోషంగా గడపాలన్నారు. కోదాడ యూనిట్ వారు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం జన్మదిన వేడుకలు జరుపుకునే వారిని కేక్ కట్ చేయించి శాలువా, మెమెంటో, పూల బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాసరావు, బొల్లు. రాంబాబు, రఘు వరప్రసాద్, పొట్ట జగన్మోహన్, హనుమారెడ్డి, వెంకటేశ్వరరావు, విద్యాసాగర్, నరసయ్య, ఖలీల్ అహ్మద్, వీరబాబు, భ్రమరాంబ, శోభ తదితరులు పాల్గొన్నారు.

# దివ్య బాల స్కూల్లో ఎన్నికలు



భువనగిరి రూరల్, మేజర్‌న్యూస్ : మంగళవారం భువనగిరి మండలం అనాజీపురం గ్రామంలోని దివ్య బాలస్కూల్‌లో ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలొ ముఖ్య అతిధి స్కూల్ ఫౌండర్ చైర్మన్, ఫాదర్ కాట రాజులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా విద్యార్థుల నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలి అని తెలిపారు. స్కూల్ కరస్పాండెంట్ చిన్నప్ప మాట్లాడుతు ప్రజా స్వామ్యంలో ఓటు చాల విలువైనది అని తెలిపారు. విద్యార్థులు రాజకీయంగా ఎదగాలి అని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సౌజన్య మాట్లాడుతు ఎన్నికలలో విజయం సాధించిన విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్

చివ్వెంల, మేజర్‌న్యూస్ : తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల చివ్వెంల ఎట్ సూర్యాపేట నందు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపిసి, బైపిసిలో పరిమిత ఖాళీలకు ఈనెల 31న స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రధానాచార్యులు జివి విద్యాసాగర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 2025 పదవ తరగతిలో మొదటి సారి పాస్ అయిన విద్యార్థుల నుండి 31వ తేదీ రోజు తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల చివ్వెంల ఎట్ సూర్యాపేట నందు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు అడ్మిషన్లు స్వీకరించబడుతాయని పేర్కొన్నారు. మధ్యాహ్నం 2 గంటల తరువాత మెరిట్ ప్రకారం స్పాట్ అడ్మిషన్స్ కౌన్సిలింగ్ నిర్వహించబడుతుందని వివరించారు. అడ్మిషన్ కోరు విద్యార్థులు ఒరిజినల్ కుల, ఆదాయ సర్టిఫికెట్స్, పదవ తరగతి ఆన్‌లైన్ మెమో, టీసీ, స్టడికండక్ట్‌లతో పాటు ఆధార్, రేషన్‌కార్డు ఉన్నచో రేషన్ జిరాక్స్‌లతో హాజరు కావాలని సూచించారు. ఇతర వివరాలకు 7995010665ను సంప్రదించాలని కోరారు.

### ఆర్యవైశ్య సంఘం రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో

# వైశ్య రాజకీయ రణభేరి గోడ పత్రిక ఆవిష్కరణ

## ముఖ్య అతిధిగా పాల్గొన్న డా. కాచం సత్యనారాయణ



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : ఆగస్టు మూడో తేదీన హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో వైశ్య వికాస వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు డా. కాచం సత్యనారాయణ గుప్త ఆధ్వర్యంలో నిర్వహించే వైశ్య రాజకీయ రణభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కోరుతూ మిర్యాలగూడ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తిరునగరు భార్గవ్ మిర్యాలగూడ రైస్ మిల్లర్ల అసోసియేషన్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వైశ్య రాజకీయ రణభేరి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైశ్య వికాస వేదిక, వైశ్య రాజకీయ రణభేరి చైర్మన్ డా. కాచం సత్యనారాయణ హాజరై గోడ పత్రికను స్థానిక వైశ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల్లో వైశ్యుల వాటా తేల్చాలన్నారు. ఈ డబ్ల్యూఎస్‌లో వర్గీకరణ తేవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే నామినేటెడ్ పదవుల్లో వైశ్యులకు తగిన ప్రాధాన్యత కల్పించాలి అని అన్నారు. ఈ రణభేరి ద్వారా వైశ్యుల ఆత్మగౌరవం హక్కుల సాధనకై వైశ్య రాజకీయ రణభేరి మేమెంతో మాకంత అనే నినాదంతో ముందుకు సాగుతూ వైశ్యుల గొంతును లేవనెత్తాలి. ఆగష్టు మూడవ తేదీన ప్రతి వైశ్యుడు కుటుంబ సభ్యులుతో కలిసి ఈ రణభేరికి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ పట్టణఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తిరునగరు భార్గవ్, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ గౌరు శ్రీనివాస్, కర్నాటి రమేష్, సిహెచ్ శ్రీనివాస్, పాండురంగయ్య, జె.రాములు, నాగరాజు గుండా, గందె రాము, గుడుగుంట్ల గణేష్, గుడిపాటి నవీన్, గట్టు రమేష్, గౌరు విజయ్ కుమార్, మా శెట్టి శ్రీనివాస్, విద్యాసాగర్, కర్నాటి శరత్, శిల శ్రీనివాస్, గుంటూరు నాగేశ్వరావు ఆయిల్ శ్రీనివాస్, రేపాల శ్రీనివాస్, రేపాల లక్ష్మీకాంతం, ఇడుకుల శ్రీనివాస్, మైలవరపు మురళి, మిట్టపల్లి విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలలో నేడు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ పర్యటించనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ మధ్యాహ్నం 12 గంటలకు మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్‌లో నూతన రేషన్ కార్డులు, లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉత్తర్వులు పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొంటారని, 12:30 గంటలకు మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించు ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన,1:30 గంటలకు. దిర్శనపల్లి గ్రామంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించు నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసే కార్యక్రమాలలో పాల్గొంటారని వారు తెలిపారు. కావున వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# వడపర్తిలో వ్యక్తి దారుణహత్య



భువనగిరి రూరల్, మేజర్‌న్యూస్ : పరిధిలోని వడపర్తిలో వ్యక్తి దారుణహత్యకు గురయ్యాడు. గత మంగళవారం సాయంత్రం తోటకూరి భాను అనే వ్యక్తిని వడపర్తి గ్రామానికి చెందిన కొంతమంది వరుసకు అన్నదమ్ములు అవుతారు. గొడ్డలితో నరకడంతో సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున 3:30 నిమిషాలకు చనిపోవడం జరిగింది. అంతకు ముందే భూమికీ సంబంధించిన పంచాయతీ ఉండటంతో గత మంగళవారం కావాలని పంచాయతీ పెట్టుకుని, మృతిని అన్నా మల్లయ్య పై తోటకూరి మల్లేష్ తండ్రి బాల నర్సయ్య ఇంకొంత మందితో కలిసి పంచాయతీ పెట్టుకొకా తోటకూరి బాలయ్య కుమారుడు అజయ్ మృతుడి మల్లేష్‌ను బైక్ మీద ఎక్కించుకుని పంచాయతీ జరిగిన స్థలంలో తీసుకుని వెళ్లగా కావాలనే ఉద్దేశంతో మల్లేష్ అనే వ్యక్తి తమ అమ్మ శంకరమ్మ తోటి గొడల్లి తెపిపించుకొని వెనుకనుండి వచ్చి ఎలాంటి సంబంధం లేని భాను పై దాడి చేయడంతో బలమైన గొడ్డలి గాయం కావడంతో అతిగా రక్తస్రావం జరుగుతుండడంతో అతనిని హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారు జామున మృతి చెందినట్లు బందువులు తెలిపారు. భాను మృతికి కారణమైన మల్లేషం తండ్రి బాల నర్సయ్య, తోటకూరి సరమంద తండ్రి తొటకూరి బాలయ్య తండ్రి బాల నర్సయ్య, తోటకూరి అజయ్ తండ్రి బాలయ్య, శంకరమ్మ భర్త బాల నర్సయ్యలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. కాగ మృతుని భార్య శ్రీలతకు, ఇద్దరు కుమారులు అనిల్ కుమార్, కన్నయ్యలు ఉన్నారు.

# వైద్య శిబిరం




మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణలో ఆ పాఠశాల చైర్మన్ పసల విజయ జన్మదినంను పురస్కరించుకొని మంగళవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ చంద్రమౌళిచే ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు గల బాల, బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. తగు ఆరోగ్య సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పసల మరియన్న, విద్యార్థులు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు

*(మొదటిపేజీ తరువాయి)*

పర్యాటకులు కుటుంబ సభ్యులతో కొందరు, స్నేహితులతో కొందరు, తమ చుట్టాలతో మరి కొంతమంది సాగరందాలను వీక్షించేందుకు అధిక సంఖ్యలో రాత్రి పొద్దు పోయేదాకా తరలివస్తున్నారు. ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ మరోవైపు నాగార్జున సాగర్ జలాశయం వద్ద దృశ్యాలను చూస్తూ పర్యాటకులు పై మరిచిపోతున్నారు. పర్యాటకుల సందడితో ఒక్కసారిగా ఈ ప్రాంతమంతా పర్యాటకులతో నాగార్జున సాగర్ కాలనీలు సందడి సందడిగా మారిపోయాయి. దీనికి తోడు వాతావరణం చల్లగా ఉండటంతో పర్యాటకులు సంతోషంగా డ్యామును చూస్తూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మంగళ బుధవారాలు కూడా పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉంటుందని భావించిన పోలీసు మరియు రెవెన్యూ శాఖలు, ఎన్ఎస్పి శాఖలు సంయుక్తంగా ట్రాఫిక్ జామ్ కాకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవడానికి సన్నాహాలు చేస్తున్నారు.

**రెవిన్యూ,ఎన్ ఎస్ పి, పోలీసు అధికారుల హెచ్చరికలు**

నాగార్జునసాగర్ ప్రాజెక్టు జలాశయానికి జలాశయానికి వరద నీరు భారీగా వస్తుందని దీంతో డ్యామ్ గేట్లను ఎత్తి దిగువకు నీటి విడుదల భారీగా కొనసాగు తుందని ఈ సందర్భంగా కృష్ణానది తీరంలోని లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తం గా ఉండాలని కోరారు. కృష్ణా నదిలో స్నానానికి దిగడం, చేపల వేట కోసం కృష్ణా నది జలాశయంలో, దిగువ భాగంలో చేపల వేట నిషేధం ఉందని నీటిలోకి ఎంత మాత్రం దిగరాదని హెచ్చరికలు జారీ చేశారు. ఒకవేళ తమ ఆదేశాలను దేఖాతలు చేస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని సంబంధిత శాఖలు పేర్కొన్నాయి.

# ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

## చింతపల్లి ఎస్ఐ రామ్మూర్తి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : మండలంలో ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి అన్నారు. మంగళవారం ఉదయం సాయి రెడ్డిగూడెం శివారులో ఎస్సై తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టుకొని విచారించగా, ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేవని, పర్మిషన్ లేదని తెలిసింది. అట్టి ట్రాక్టర్ల పై కేసు నమోదు చేసి, ట్రాక్టర్ ఓనర్లు, డ్రైవర్ల మీద కేసు నమోదు చేసినట్లు చింతపల్లి ఎస్సై రామ్మూర్తి తెలిపారు. పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ఆదర్శ పాఠశాలలో స్పాట్ అడ్మిషన్లు

## ప్రిన్సిపల్ జి.రాగిణి



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలల్లో 8వ తరగతి నుండి 9వ తరగతి వరకు, ఇంటర్మీడియేట్లో మిగిలిన సీట్ల కోసం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జి.రాగిణి తెలి పారు. జులై 30 నుండి ఆగష్టు 3 వరకు టీసీ,స్టడీ సర్టిఫికెట్లతో విద్యార్థులు హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు 93973 20844 నంబర్ను సంప్రదించాలని కోరారు.

# బీసీలకే నల్లగొండ ‘డి సి సి’...?

*(మొదటిపేజీ తరువాయి)*

ఎటు తేలకపోవడంతో ఈ అధ్యక్ష పదవి కూడా వాయిదా పడింది. ఈనెల చివరి వరకు స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలబడుతుందని అందరు భావించినప్పటికీ రిజర్వేషన్ల ప్రక్రియ ఎటు తేలకపోవడంతో ప్రభుత్వమే సందిగ్దంలో ఉంది. స్థానిక సంస్థల రిజర్వేషన్ల పీఠముడి కేంద్ర ప్రభుత్వం వద్ద ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేయలేక ఢిల్లీలో బీసీలకు 42 శాతం కేటాయించాలని ఆగస్ట్ 5, 6, 7 తేదీల్లో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా సైతం చేసేందుకు క్యాబినెట్ సబ్ కమిటీ తీర్మానం చేసింది. డిసిసి అధ్యక్ష పదవి ఆశించిన వారిలో పున్నా కైలాస్ నేత, రాజా రమేష్ యాదవ్, గౌడ సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు ముగ్గురు నాయకులు పోటీ పడుతున్నట్లు సమాచారం. బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ ఎప్పుడు తేలనుందనని డిసిసి అధ్యక్ష పదవి కోసం ఎదురుచూస్తున్న పలువురు కాంగ్రెస్ నేతలు ఎదురుచూస్తున్నారు. ఇంతకు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్ 42% అమలు చేయకపోతే ఎన్నికలు జరగనిచ్చేది లేదని బీసీ సంఘాల నేతలు పేర్కొంటున్నారు.

# రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియ

*(మొదటిపేజీ తరువాయి)*

ఆర్థికంగా బలోపే తం అవ్వడమే లక్ష్యంగా తీసుకొని ప్రభుత్వం మహిళల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందన్నారు. భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ పేద ప్రజలకు నూతన రేషన్ కార్డులు గురించి గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి ఏ బియ్యంతో అయితే తింటున్నారో అదే విధంగా ప్రతి పేద ప్రజలు కడుపునిండా అన్నం తినాలని దృఢ సంకల్పనతో గొప్ప కార్యక్రమం ప్రారంభించడం జరిగిం దన్నారు. ప్రభుత్వం వచ్చిన మొదటిలోనే మహిళలకు అత్యధిక ప్రాధాన్య తనిస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. భారతదేశం లోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రం ప్రజాపాలనలో బాగంగా పేదలు, రైతులు, పై ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తూ అన్ని సంక్షేమ పథకాలతో ముందుకు తీసుకెళ్తుందన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుంద న్నారు. ఇది నిరంతర ప్రక్రియ ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు. రేషన్ కార్డు అనేది ఒక కల తదనగుణంగా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చి ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తు దన్నారు. ఇంకను ఎవరైనా అప్లై చేసుకోకే మీ సేవ ద్వారా అప్లై చేసుకుంటే పరిశీలించి రేషన్ కార్డు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రభుత్వం అందిస్తున్న సకల సదుపాయాలు, విద్యా బోధన పై నమ్మకం పెరిగిందని, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు మంత్రుల చేతి మీదగా రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్. చౌహాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖా బాబురావు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీఈడీ అభ్యర్థుల మహా పాదయాత్రను విజయవంతం చేయాలి



రామన్నపేట, మేజర్‌న్యూస్ : స్కూల్ అసిస్టెంట్ పోస్టుల డైరెక్ట్ రిక్రూట్మెంట్ కోటాలో బీఈడీ అభ్యర్థులకు కేవలం 30 శాతం ఇస్తూ ఎస్జీటీలకు 70 శాతం ప్రమోషన్ ఇవ్వడాన్ని నిరసిస్తూ తమకు కనీసం 80 శాతం తగ్గకుండా కోటా ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర బీఈడీ అభ్యర్థుల సంఘం మహా పాదయాత్ర నిర్వహించ తలపెట్టిన నేపథ్యంలో ఈ మహా పాదయాత్ర ఆదివారం ఆగస్టు 3 నుంచి గురువారం 7 వరకు ఉంటుందని తెలంగాణ రాష్ట్ర బీఈడి అభ్యర్థల సం ఘం, జిల్లా అధ్యక్షులు తలారీ గణేష్ అన్నారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహా స్వామి దేవాలయం నుంచి హైదరాబాద్‌లోని ఎస్సీఆర్టీ విద్యా కమిషన్ వరకు పాదయాత్ర కొనసాగుతుందని. రాష్ట్రంలోని అభ్యర్థులంతా అధిక సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయడంలో భాగస్వామ్యమవ్వాలని, ఆయన అన్నారు. నవంబర్, డిసెంబర్ నెలల్లో 10 వేల పోస్టుల నోటిఫికేషన్ వస్తుందని అంటు న్నారు. మన పోస్టుల కోసం మనం పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైం దని. ఈపాదయాత్రకు అధిక సంఖ్యలో పాల్గొనాలని, తలారీ గణేష్ అన్నారు.

# మునిపంపుల హైస్కూల్‌కు ఐరన్ గ్యాస్ స్టవ్ ప్రధానం

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని మునిపంపుల ఉన్నత పాఠశాలకు మంగళవారం సేవాభారతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ పోషకులు మన్నె పద్మారెడ్డి 2 - బర్నర్ ఐరన్ గ్యాస్ స్టవ్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి మాట్లాడుతూ పద్మారెడ్డి వంటి దాతలు పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములవుతూ వంట చేయడంలో ఎదురవుతున్న ఇబ్బందులు గమనించి కోరగానే గ్యాస్ పొయ్యి అందించడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా మన్నె పద్మారెడ్డిను పాఠశాల తరపున సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు మాజీ సర్పంచ్ కట్టా యాదయ్య, మిర్యాల శ్యాంసుందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జిల్లా పంచాయతీ అధికారి ఆకస్మిక పర్యటన



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ఓటరు జాబితా మేడ్జింగ్ జరుగుతున్న విధి విధానాలపై జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య మరిగూడ గ్రామ పంచాయతీని ఆకస్మికంగా సందర్శించారు. గ్రామానికి సంబంధించిన పారిశుధ్యంపై సంబంధిత పంచాయతీ కార్యదర్శికి పలు సూచనలు చేశారు. మండల కేంద్రం నుంచి ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లే దారిలో రైతు వేదిక వద్ద రోడ్డులో గుంతలుగా ఏర్పడి నీటి నిల్వతో మురికి గుంటగా మారిపోయింది. మురికి నీటి నిల్వతో బాటసారిలకు, అటు వాహనదారులకు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మర్రిగూడ పంచాయతీ కార్యదర్శి యూసుఫ్ జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్యకు వివరించారు. అక్కడ బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదనల కోసం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఢిపిఓ హామీ ఇచ్చారు. మండల కేంద్రంలో ఉన్న క్రిమిటోరియంనకు 12.60 లక్షలు మంజూరయ్యారని పని పూర్తికాకుండా అసంపూర్తిగా ఉన్నందున ఈ సమస్యను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్లి అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని డిపిఓ వెంకయ్య ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి రవికుమార్, మర్రిగూడ పంచాయతీ కార్యదర్శి ఎం.డి.యూసుఫ్ తదితరులు ఉన్నారు.

# సినారె కలానికున్న ప్రత్యేకత శబ్దశక్తి అర్థ యుక్తి



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జప్తి వీరప్పగూడెం మిర్యాలగూడ మండలం నందు ప్రముఖ కవి జ్ఞానపీఠ అవార్డు గ్రహీత ఆచార్య సింగిరెడ్డి నారాయణరెడ్డి సినారె 94వ జయంతి కార్యక్రమం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపాటి కోటయ్య మాట్లాడుతూ సినారే తన రచనల ద్వారా తెలుగు సాహిత్యానికి ఎనలేని కృషిచేశారు అని అలాగే ఇప్పటి యువకులకు యువ సాహితీవేత్తలకు వారు రాసిన ఆధునికాంధ్ర కవిత్వం సాంప్రదాయాలు ప్రయోగాలు అన్న సిద్ధాంత గ్రంథం నేటికీ ప్రామాణికంగా ఉండటమే వారి యొక్క ప్రతిభకు నిదర్శనమని, వారి రచనల్లో శబ్దశక్తి, అర్థయుక్తి ఎంతో మందిని ఆకర్షించిందని, సినీ వినీలాకాశంలో నిలిచిన అభినవ అక్షర కర్ణుడుగా నన్ను దోచుకుందువటే వన్నెల దొరసాని దగ్గర నుండి నేటి అరుంధతి సినిమాలోని జేజమ్మ పాట వరకు ఎన్నో వందల పాటలను అందించి సినీ కవిగా కీర్తి గడించారని, ప్రపంచ సాహిత్య సమ్మేళనంలో తెలుగు భాష ప్రతినిధిగా పాల్పంచుకున్నారని పల్లెపరిమలం నింపుకొని మట్టిని ముద్దాడిన తెలంగాణ తేజం కనక వారి సాహిత్య కృషిని నేటి తరం కొనసాగించవలసిన ఆవశ్యకత ఉన్నదని అందుకే నేటి యువకులు, సాహితివేత్తలు వారిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎడవల్లి దామోదర్ రెడ్డి, పి.జగదీశ్వర్ రెడ్డి, ఒట్టె మాధవి, టి.శ్రీనివాసరెడ్డి, రవికుమార్, రేణుక విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే రాక

చింతపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రేషన్ కార్డులను పంపిణీ చేయడానికి చింతపల్లి మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసినట్లు ఎమ్మార్వో రమాకాంత్ శర్మ, కార్యాలయ సిబ్బంది తెలిపారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బాలునాయక్ వచ్చి కార్డులు పంపిణీ చేయనున్నట్లు వారు తెలిపారు.

# స్వర్ణగిరిలో ఘనంగా గరుడ పంచమి వేడుకలు



*భువనగిరి జిల్లా బ్యూరో*

స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో గరుడ పంచమి పురస్కరించుకొని గరుడ ఆళ్లవార్‌కి అర్చక స్వాములు నవ కలశ పంచామృత అభిషేకాన్ని వైభవపేతంగా నిర్వహించారు. అదేవిధం గా నవ కలశ పంచామృత అభిషే కాన్ని వైభవపీతంగా నిర్వహించినారు. అనంతరం స్వర్ణగిరిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థా నంలో శ్రీ పద్మావతి అమ్మవారికి శ్రావణమాసం సందర్భంగా నిత్యా ర్చనలు పూర్తి అయిన తర్వాత నవ కలశ పూర్వక పంచామృతాభిషేకం నిర్వహిం చినారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దీవెనలకు కృతనిశ్చయలు అయినారు. మంగళవారం స్వామివారి అన్న ప్రసాదం సుమారుగా 3000 నుండి 4000 మంది భక్తులు అందుకున్నారు. ఈ వేడుకలలో పలువురు ప్రముఖులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులకు భయపడేది లేదు

## బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్



నూతనకల్, మేజర్‌న్యూస్ : సోషల్ మీడియాలో బిఆర్ఎస్ పార్టీ తరఫున అధికార పార్టీలో ఉన్న లోపాలను ఎత్తి చూపిస్తున్న బిఆర్ఎస్ కార్యకర్తలను నిరంతరం ఏదో ఒక సాకు చూపెడుతూ కేసుల పాలు చేస్తు అధికార పార్టీ అండదండలతో పోలీసు యంత్రాంగం అక్రమ కేసులు బనాయించడం ఏమాత్రం సమంజసం కాదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తాల్లసింగారం గ్రామానికి చెందినటువంటి బిఆర్ఎస్ కార్యకర్తలు రోజువారి పనులు చేసుకుంటూ అధికార పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని సోషల్ మీడియాలో యాక్టివ్‌గా పని చేస్తున్న, పార్టీకి సానుభూతిపరులుగా ఉన్న కార్యకర్తలను 27వ తారీకు గ్రామ పంచాయతీ కార్యాలయం శిలాఫలకాన్ని ధ్వంసం చేశారన్న సాకుతో సంబంధం లేకుండా వేరువేరు ప్రాంతాల్లో ఉంటున్న వారిపై స్థానిక అధికార పార్టీ నాయకుల సహకారంతో పోలీసులు అనవసర కేసులు బనాయించడం, వారి కుటుంబాలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా చేయడం ఇది ఎంత మాత్రం మంచి పద్ధతి కాదని, ఏ విధమైన ఎంక్వయిరీ లేకుండానే ముగ్గురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం దేనికి సంకేతమని, పోలీసు యంత్రాంగం అధికార పార్టీ అండతో ప్రశ్నిస్తున్న వారిపై నిర్బంధమైన కేసులకు గురిచేసి వారిలో మానసిక క్షోబను నింపి ఏదో ఒక విధంగా ఒత్తిడి చేస్తూ బిఆర్ఎస్ కార్యకర్తలను ఇబ్బందులు పెట్టడం ఏమాత్రం సహించబోమని గత నెలలో గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే సహకారంతో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని అప్పటి సర్పంచ్ అధికారుల సమక్షంలో ప్రజాప్రతినిధుల సమక్షంలో శంకుస్థాపన చేసి పూర్తి చేసిన అనంతరం సర్పంచ్ పదవి కాలం అయిపోగా దాన్ని జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన కొంతమంది ఇది ఎక్కడ గత ప్రభుత్వానికి క్రెడిట్ దక్కుతుందో అన్న ఉద్దేశంతో ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ప్రోటోకాల్ ప్రకారం ఉన్నటువంటి శంకుస్థాపన శిలాఫలకాన్ని ధ్వంసం చేసి నెలగడుస్తున్న ఇదే పోలీసు యంత్రాంగం పట్టించుకోకపోగా వారిపై కేసులు నమోదు చేయకపోగా ఈరోజు జరిగిన ఘటన మనసులో పెట్టుకొని ఉద్దేశపూర్వకంగా సోషల్ మీడియాలో బిఆర్ఎస్ పార్టీ తరఫున యాక్టివ్‌గా ఉన్నటువంటి కార్యకర్తలను ఏదో రకంగా వారిని ఇబ్బందులకు గురి చేయాలని అధికార పార్టీ నాయకులు పోలీసు యంత్రం గాన్ని ఉపయోగించుకొని వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ ఇబ్బందుల గురి చేస్తే తస్మాత్ జాగ్రత్త చూస్తూ ఊరుకోమని, అధికారం ఎవరికి శాశ్వతం కాదని అలాంటి వాటికి తలొగ్గకుండా పోలీసు యంత్రాంగం పాక్షికంగా పారదర్శకంగా కేసులను విచారించి దోషులు ఎవరో తేల్చాలి తప్ప ఏ విచారణ లేకుండానే తప్పుడు కేసులను బనాయించడం మంచి పద్ధతి కాదని పోలీసులు ఒకసారి ప్రతిపక్షం మీద కేసులు చేసేటప్పుడు పరిశీలన చేసుకోవాలని గతంలో జరిగిన ఘటన, ఈరోజు జరిగిన ఘటన బిఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని అవసరమైతే న్యాయ పోరాటానికి ఎంత దూరమైనా వెళ్దామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చూడి లింగారెడ్డి, గాడుదుల లింగరాజు యాదవ్, కొచ్చర్ల బాబు, బత్తుల విద్యాసాగర్, రేసు వెంకటేశ్వర్లు, కనకటి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బాలుర ఎస్సీ హాస్టల్‌ను ఎంపిడిఓ ఆకస్మిక తనీకి



రామన్నపేట, మేజర్‌న్యూస్ : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఎస్సి హాస్టల్‌ను, ఎంపిడిఓ, ఆవుల రాములు సోమవారం సాయంత్రం ఆకస్మికంగా తనీకిచేసి విద్యార్థులకు వండిన వాంటలను పరీశించి విద్యార్థులతో ఆయన బోజనంచేసి వారితోమాట్లాడి హస్టల్‌లో స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు, ఆనంతరం ఎంపిడిఓ, హస్టల్‌లోనే విద్యార్థులతో కలసి, ఎంపిడిఓ, ఆవుల రాములు నిద్ర పోయారు. హస్టల్ వార్డెన్, సుధాకర్, సిబ్బంది ఉన్నారు.

## వెల్లంకిలో శ్రీ నాగేంద్ర స్వామి, శ్రీ వల్లి దేవసేన సమేత

# సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవము



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని వెల్లంకి గ్రామంలో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారి ద్వితీయ వార్షిక కళ్యాణ మహోత్సవములో గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడ్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావనతో భక్తి భావంతో వెల్లంకి గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ, ఈ యొక్క దేవాలయం నిర్మించి నిర్వహణ బాధ్యతలు చేస్తున్న తూడి మురళీధర్‌ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త తూడి మురళీధర్ దంపతులు, ఈడెం శ్రీనివాస్ దంపతులు, గంజి రంగయ్య దంపతులు పాల్గొన్నారు.

# బాలికల ఎస్సీ హాస్టల్‌ను ఫుడ్ ఇన్స్‌పెక్టర్ ఆకస్మిక తనీకి

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో ని ప్రభుత్వ బాలికల ఎస్సి హాస్టల్ ను, ఫుడ్ ఇన్ స్పెక్టర్ స్వాతి ఆకస్మికంగా తనీకి చేశారు, ఈసందర్భంగా ఆమె హస్టల్ ను పరిశీలించారు. ఆనంతర విద్యార్థులతో కలిపి బోజనం చేసి వారితో మాట్లాడురు, రాత్రి స్వాతి విద్యార్థులతో కలసి బసచేశారు. ఆమె వెంట హస్టల్ వార్డెన్, డి.రాజాలు బాయి, సిబ్బంది ఉన్నారు.



## నాగుల పంచమి రోజున పుట్ట వద్ద ప్రత్యేక పూజలు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మంగళవారం నాగుల పంచమి సందర్భంగా యాదగిరిగుట్ట కొండపైన వెలసిన పుట్టలో ప్రత్యేక పూజలు చేసి భక్తులు అనంతరం కొండపైన స్వామివారిని దర్శించుకున్నారు. నాగుల పంచమి సందర్భంగా యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి వెళ్లే ఘాటు రోడ్డు గల పుట్ట వద్ద భక్తులు ఉదయం నుండి ఆదిశేషునికి భక్తి భావంతో విశేష పూజలు చేశారు. కొండపైకి వెళ్లే దారిలో ఘాట్ రోడ్డుపై వెలసిన పుట్ట వద్ద స్థానిక భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పుట్టలో పాలుపోసి, నైవేద్యంగా పండ్లు, దీపారాధన చేసి ప్రత్యేక పూజలు చేశారు. నాగుల చవితి సందర్భంగా యాదాద్రిలో వెలసిన ఈ పుట్టలో పాలుపోసి ఎవరైతే కోర్కెలు కోరుతారో నాగదేవత తప్పకుండా వారి వారి కోర్కెలను నెరవేరుస్తుందని భక్తుల నమ్మకం అందుకని ప్రతి సంవత్సరము నాగుల పంచమి రోజున పుట్ట వద్ద ప్రత్యేక పూజలు చేస్తామని భక్తులు తెలిపారు.

## ఆంజనేయ స్వామికి ఆకు పూజ

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మంగవారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం, పురోహితులు కలకోట కార్తికాచార్యులు మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో, వెయ్యి ఒకటి తమలపాకులతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మండపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు.పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. ఈ ఆకు పూజలో భక్తులు, స్థానికులు పాల్గొన్నారు. మంగళవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 14,96,072.

### తండ్రి, కుమారునికి

## తెలుగు సాంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ ఇంటర్నేషనల్ అవార్డు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా మాల్ వెంకటేశ్వరనగర్‌కు చెందిన సోమ బ్రహ్మాచారి, వారి కుమారుడు శివ రామాచారికి బెంగళూరులో తెలుగు సాంస్కృతి సాహితి సేవ ట్రస్ట్ ఇంటర్నేషనల్ అవార్డును అందజేశారు. కార్యక్రమంలో ముంజంపల్లి సోమ బ్రహ్మాచారి సోమ శతకము, విశ్వకర్మ వ్రతకల్పం గ్రంథ రచన, (ఇత్తడి, రాగి, వెండి, బంగారం)లోహ శిల్పి గాను పురస్కారం చేశారు. ముంజంపల్లి శివరామాచారికి వరల్డ్‌లో అతి చిన్న శివలింగాన్ని 0.5 ఏం.ఏం. తెలంగాణ అమరవీరుల స్థూపం 0.5, పెన్సిల్ మోన పై గణపయ్య విగ్రహం, అప్లైడ్ పెయింట్స్ కు బెంగళూరులో ఇంటర్నేషనల్ అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఇట్టి కార్యక్రమంలో తెలుగు సాహితీ సాంస్కృతి ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ మాచవరం గౌరీ శంకర్, అయోధ్య రాముల వారి స్వర్ణ పాదుకల రూపశిల్పి డాక్టర్ పిట్టంపల్లి. రామలింగాచారి ఇంటర్నేషనల్ ఎక్సలెన్సీవ్ అవార్డు గ్రహీత, ముఖ్య అతిథులుగా మోహన రావు శర్మ స్థపతి, పలు రంగాల ప్రముఖులు ఇట్టి కార్యక్రమములో పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థుల సంపూర్ణ వికాసం

### డీఈఓ సత్యనారాయణ



మోత్కూర్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి, సంపూర్ణ వికాసం సాధ్యమైతుందని జిల్లా విద్యాశాఖ అధికారి కె.సత్యనారాయణ అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రుల సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.గోపాల్ రెడ్డి అధ్యక్షతన ఈ విద్యా సంవత్సరంలో నూతనంగా చేరిన విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మాన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తల్లిదండ్రులకు పాదపూజ, పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా వందేమాతరం ఫౌండేషన్ చైర్మన్ రవీంద్ర మాట్లాడుతూ ముఖ్యంగా పిల్లల పట్ల తల్లిదండ్రుల ప్రవర్తనలో మార్పు రావాలని అభిప్రాయపడ్డారు. తల్లిదండ్రులే పిల్లలకు మార్గదర్శకులని ఉపాధ్యాయుల కంటే తల్లిదండ్రుల ప్రవర్తనే విద్యార్థి భవిష్యత్తుపై ప్రభావం చూపుతోందని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రసంగాలు, పాటలు సభికులను అలరించాయి. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి, సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్, తిరుమలగిరి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దబ్బెటి శైలజ, పాఠశాల పూర్వ విద్యార్థులు అవిశెట్టి ఆవిలిమల్లు, గుజ్జ సోమనర్సయ్య, ఉపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు, అంజయ్య, రాంప్రసాద్, శ్రీనివాస్, వెంకటయ్య, ప్రవీణ్ కుమార్, వెంకటాచారి, లలితా కుమారి, రవీందర్ రెడ్డి, రామకృష్ణ, మంజుల, కవిత, జయశ్రీ, రవికుమార్, స్వప్న, కవిత, సుధీర్ కుమార్, శశి కుమార్, వెంకటేశ్వర్లు, అశోక్, శంకర్, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటరమణ, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలోని 84% మంది ప్రజలకు సన్న బియ్యం


### - దేశంలోనే చారిత్రాత్మక, విప్లవాత్మక మార్పు


### - పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ

### మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

సమాజంలోని 84 శాతం మంది ప్రజలకు సన్నబియ్యం ఇవ్వడం దేశంలోనే చారిత్రాత్మక, విప్లవాత్మక మార్పు అని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.మంగళవారం అయన నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని కట్టంగూరు మండల కేంద్రంలో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ సన్న బియ్యం పై 10 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నామని, దేశంలో ఏ రాష్ట్రంలో సన్నబియ్యం ఇవ్వడం లేదని, రైతులు సన్న వడ్లు పండించేలా ప్రోత్సహించి వారి నుండి వడ్లు సేకరించి మిల్లుల ద్వారా సన్నబియాన్ని చేయించి 57 రూపాయలకు కిలో సన్నబియ్యాన్ని కొనుగోలు చేసి ప్రజలకు ఉచితంగా ఇస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. గతంలో దొడ్డు బియ్యం ఇచ్చేవారని, అది సరిగా ఉపయోగపడకపోగా, అక్రమాలకు ఆస్కారం ఉండేదని అన్నారు . గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, తాము దారిద్ర రేఖకు దిగువనున్న అందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించి రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వం ఏర్పాటైన సమయంలో రాష్ట్రంలో 89 లక్షల రేషన్ కార్డులు ఉంటే ఇప్పుడు ఆ సంఖ్య 97 లక్షలకు పెరిగిందని, రెండు కోట్ల 80 లక్షల మంది లబ్ధిదారుల నుండి మూడు కోట్ల 15 లక్షలకు లబ్ధిదారులు పెరిగారని తెలిపారు. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం జరుగుతుందని, నకిరేకల్ నియోజకవర్గంలోని 72,284 కార్డులు ఉండేవని కొత్తగా 8231 కార్డులు ఇచ్చామని తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గంలోని అయిటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్‌తో పాటు, నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. జిల్లాలో ఇరిగేషన్ పనులు అత్యంత వేగవంతంగా చేయిస్తామని ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు. రేషన్ షాపు డీలర్లకు ఇచ్చే కమిషన్ విషయం పై ఫైలు సమర్పించాలని వేదికపై ఉన్న ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ జోహార్ ని ఆదేశించారు. జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రేషన్ కార్డులు రావడం వల్ల అనేక సంక్షేమ కార్యక్రమాలు పేదవారికి అందుతాయని అన్నారు. నల్గొండ జిల్లాలో 62,700 మందికి కొత్త కార్డులు ఇవ్వడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు సన్న బియ్యంతో పాటు, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, 60 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని రేషన్ కార్డులు రానివారు మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. నకిరేకల్ నియోజకవర్గంలో అయిటిపాముల ఎత్తిపోతల పథకం కింద పెండింగ్లో ఉన్న భూసేకరణ బిల్లులను మంజూరు చేయాలని, అలాగే బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు కింద ఉన్న భూసేకరణ నిధులు విడుదల చేయాలని కోరారు. ఇందుకు మంత్రి స్పందిస్తూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో నీటిపారుదల భూసేకరణకు సంబంధించి ఎంత త్వరగా భూసేకరణ చేస్తే





అంత త్వరగా నిధులు విడుదల చేస్తామని చెప్పారు. రెవెన్యూ, అటవీ భూములకు సంబంధించి భూ సేకరణ విషయంలో ఉమ్మడి జిల్లా కలెక్టర్లు పూర్తి వివరాలతో హైదరాబాదులో ఏర్పాటు చేసే సమీక్షకు రావాలని ఆదేశించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టుల్లో నీరు వచ్చిందని, ప్రత్యేకించి బ్రాహ్మణ వెల్లెముల ద్వారా సాగునీరు రావడం పట్ల రైతుల కళ్ళల్లో సంతోషం కనబడుతున్నదని, అయిటిపాముల పనులు శర వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్. చౌహాన్ మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రులు లబ్ధిదారులకు రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను, ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కులను పంపిణీ చేశారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్డీవో వై.అశోక్ రెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

### సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటుకు

# ర్యాంప్ ద్వారా అవకాశాలు

## - డీట్ అవగాహన రిజిస్ట్రేషన్ నమోదు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి తీసుకువచ్చిన (రైసింగ్ అక్సలరేటింగ్ ఎంఎస్ఎంఈ పెర్ఫార్మెన్స్) ప్రాజెక్ట్ గురించి మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు మండల పరిషత్ కార్యాలయంలో, ఎంపిడిఓ, ఆవుల రాములు అధ్యక్షతన అవగాహన సదస్సును జిల్లా ఈడీసీ మేనేజర్ కుమ్మరికుంట్ల రంజిత్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త పరిశ్రమలకు, ఉన్న అవకాశాలను ,ప్రభుత్వ పథకాలను, తెలుసుకుని సద్వినియోగం చేసుకుని ప్రతి ఒకరు మహిళలు నిరుద్యోగులు పారిశ్రామికవేత్తలుగా తయారు అవ్వాలని ఈ సందర్భంగా సూచించారు. తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగుల కొరకు ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన డిట్ పోర్టల్ గురించి వివరిస్తూ గ్రామాలలో ఉన్న నిరుద్యోగులు ప్రతి ఒక్కరు డిట్‌లో నమోదు చేసుకొని తద్వారా ఉద్యోగ అవకాశాలను పొందుకోవాలని, ఈ సందర్భంగా తెలియజేసి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ, రఫూవ్ అలీ, మండల అధికారులు, రామన్నపేట పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ ఆలయానికి భక్తుల రద్దీ..

## పాలు పోసి మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు...



కనగల్, మేజర్ న్యూస్ః మండలం లోని ధర్వేశిపురం స్టేజీ వ ద్దగల శ్రీ రే ణుక ఎల్లమ్మ ఆలయాని మంగళ వారం భక్తుల రద్దీ కొనసాగింది. అమ్మ వారికి ఇష్టమైన రోజుల మంగళ వారం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహంచి మొక్కులు చెల్లించుకున్నారు.అమ్మవారికి వడిబియ్యం,పసుపు,కుంకుమలు,చీరేసారేలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఇదిలా ఉంటే నాగుల పంచమిని పురస్కరించుకుని భక్తులు పుట్టవద్ద పాలు,పూలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.మరి కొంతమంది భక్తులు కోరిన కోరికలు నెరవేరాలని కోరుతూ వేప చెట్టుకు ముడుపులు కట్టి మొక్కులు తీర్చుకున్నారు.భక్తులు బోనాలతో తరలి వచ్చి డప్పుచప్పుళ్ల నడుమ ఆలయ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి ఇష్టమైన బోనంను నైవేద్యం సమర్పించారు.భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసారు.కార్యక్రమంలో ఆలయ ఈవో అంబటి నాగిరెడ్డి,అర్చక స్వాములు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.



# ఘనంగా నాగపంచమి పూజలు



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీసంతోషి మాత దేవాలయంలో శ్రావణ శుద్ధ పంచమి (నాగ పంచమి) సందర్భంగా మంగళవారం ప్రత్యేక అభిషేకాలు, శ్రీఆంజనేయ స్వామికి ప్రత్యేక ఆకుపూజలు, శ్రావణ మంగళ గౌరీ దేవి వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ దేవాలయంలో వేంచేసి ఉన్న మానసాదేవి, శ్రీసంతాన నాగదేవత అమ్మవార్లకు ప్రత్యేకంగా భక్తుల స్వహస్తాలతో పంచామృత అభిషేకం నిర్వహించారు. శ్రీఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి, ఆకు పూజ, వడమాల సేవా కార్యక్రమం నిర్వహించారు. శ్రావణమాసం మంగళవారం పురస్కరించుకొని మంగళగౌరీ దేవి వ్రతము నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షకార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా, బ్రాహ్మండ్లపల్లి మురలీధర్, కోశాధికారి పాలవరపు రామమూర్తి, ఉపకోశాధికారి కొత్త మల్లికార్జున్, సహాయ కార్యదర్శి ఉప్పల రమేష్, కమిటి సభ్యులు కక్కిరేణి పద్మ, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం, భక్తులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడాలి



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణంను కాపాడాలని సిఈఓ అప్పారావు అన్నారు. మంగళవారం గుంపుల తిరుమలగిరి గ్రామాల్లో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి కాలుష్యరహిత దేశ నిర్మాణం కోసం సంకల్పం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సంతోష్‌కుమార్, ఎంపిఓ దయాకర్, ఎపిఓ నాగయ్య, పంచాయితీ కార్యదర్శి కవిత, ఫీల్డ్ అసిస్టెంట్ జలేందర్, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసి రిజర్వేషన్ పై భాజాప వైఖరి స్పష్టం చేయాలి

## - సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు ఎస్ వీరయ్య

చౌటుప్పల్, మేజర్ న్యూస్ః బీసి రిజర్వేషన్ పైభాజాప వైఖరి స్పష్టం చేయాలని సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. మండల కేంద్రంలోని ఎంఎస్ వివాహ వేడుకల మందిరంలో మంగళవారం జిల్లా ముఖ్య కార్యకర్తల స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. సీనియర్ నాయకులు గొశిక స్వామి జెండా ఎగురవేశారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికలలో 42 శాతం బీసి రిజర్వేషన్ అమలు చేస్తారని, కాంగ్రెస్ ప్రభుత్వం శాసన సభలో తీర్మానం చేసి కేంద్రంకి పంపితే కేంద్ర ప్రభుత్వం బీసి రిజర్వేషన్ పై స్పష్టత ఇవ్వకపోవడంతో తెలంగాణ ప్రజలకు అన్యాయం జరుగుతున్నట్లు ఆరోపించారు. సిగాచి ఘటనలో మరణించిన కుటుంబాలకు కోటి రూపాయల నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, కె నర్సింహ, బి అనురాధ,ఎం బాలరాజు, కె మల్లేషం, జె పెంటయ్య, బి క్రిష్ణ రెడ్డి, డి పాండు, జి శ్రీనివాస్, జి సైదులు, పురపాలక కార్యదర్శి గోశిక కరుణకర్, కిష్టయ్య, రామేశ్వరి, మధు, శ్రీను పాల్గోన్నారు.

# ఉపాధ్యాయ అధ్యాపక పోస్టుకు ధరఖాస్తులకు ఆహ్వానం

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న పీజీ సిఆర్టి సివిక్స్ పోస్టుకు అతిథి ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టుకు అర్హులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మునుగోడు కేజీబీవీ ప్రత్యేక అధికారిణి పుష్పలత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన వారు ప్రస్తుత విద్యా సంవత్సరానికి గాను పని చేయాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన మహిళా అభ్యర్థులు రెండు రోజులలో కేజీబీవి మునుగోడు పాఠశాల యందు దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.

# మోడల్ స్కూల్‌లో నూతన జాతీయ విద్యా విధానం వార్షికోత్సవం



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ ః ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పిఎంశ్రీ) నూతన జాతీయ విద్యా విధానం 5వ వార్షికోత్సవ వేడుకలను తిరుమలగిరి మండల పరిధి అనంతారం మోడల్ స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి ఇట్టమల్ల శాంతయ్య హాజరై పిఎంశ్రీ స్కూల్‌గా ఎంపిక కాబడిన మోడల్ స్కూల్లో నూతన జాతీయ విద్యా విధానం ఐదవ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన పిఎంశ్రీ శిలాఫలాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్కారు పాఠశాలలను ఆధునిక పరిశోధన కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథకం ప్రవేశపెట్టిందని భారత ప్రభుత్వం ప్రారంభించిన కేంద్ర ప్రాయోజిత పథకం కేంద్ర ప్రభుత్వాలు రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థలు అలాగే కేంద్రీయ విద్యాలయ సంఘటన్, నవోదయ విద్యాలయ సమితి పర్యవేక్షణలో 14500కి పైగా పిఎంశ్రీ పాఠశాలలు స్థాపించడం దీని లక్ష్యం అన్నారు. ఈ పాఠశాలలో ప్రతి విద్యార్థికి సమ్మిళితమైన మరియు స్వాగతించే వాతావరణాన్ని సృష్టించడం వారి శ్రేయస్సును నిర్ధారించడం, సుసంపన్నమైన అభ్యాస వాతావరణం అందించడం లక్ష్యంగా పెట్టుకున్నాయన్నారు. విభిన్న శ్రేణి అభ్యాస అనుభవాలను అందించడం, విద్యార్థులకు మంచి భౌతిక మౌలిక సదుపాయాలను అందించడం దీని లక్ష్యం అన్నారు. దోహదపడే బహువచనం ద్వారా ఆ విధంగా ఏర్పడిన పాఠశాలలు దేశవ్యాప్తంగా 13070 ఏర్పాటయ్యాయని తెలంగాణ రాష్ట్రంలో 832, తెలంగాణలో 31 జిల్లాల్లో ప్రతి జిల్లాకు ఒక బెస్ట్ స్కూల్‌గా ఎంపిక చేయడం జరిగింది. దీనికి విద్యార్థులు కష్టపడి చదివి ఈ విద్యా సంవత్సరంలో ఉత్తమ మార్కులు సాధించి పాఠశాలను రాష్ట్రస్థాయిలో ఉత్తమ పాఠశాలగా నిలబెట్టి ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకరావాలన్నారు. అనంతరం ప్రధానమంత్రి ప్రసంగాన్ని విద్యార్థులతో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ముఖ్య అతిథి ఎల్సోజు నరేష్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### శ్రీ సీతారామాచంద్ర స్వామి ఆలయంలో

# నాగుల పంచమి వేడుకలు

చౌటుప్పల్, మేజర్ న్యూస్ ః పట్టణంలోని శ్రీ సీతారామా చంద్రస్వామి ఆలయంలో నాగుల ఎంచమి సందర్భంగా మహిళామనులుచే అర్చకులు పెద్ది కిషోర్ శర్మ నాగదేవతకు అభిషేకాలు, పూజా కార్యక్రమాలు చేపట్టారు. వేడుకలలో భాగంగా నాగదేవత విగ్రహ దాతలు దండ హిమబిందు-అరుణ్ కుమార్ దంపతులచే నాగదేవతకి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటి అధ్యక్షులు బోబ్బిళ్ళ మురళి, ధర్మకర్తలు కె చంద్రశేఖర్ గుప్త, జి వెంకటేష్, వి వెన్నెల రవి గౌడ్, టి నర్సింహ మహిళా భక్తులు పాల్గోన్నారు.

# పైలాన్‌పార్క్ సందర్శకులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చుసుకోవాలి

## - పురపాలకపరిశీలనాధికారిగుత్తవెంకట్రాంరెడ్డి

చౌటుప్పల్, మేజర్ న్యూస్ః పట్టణంలోని పైలాన్‌పార్క్ ఎదురుగా డబ్బాలను, మట్టి కుప్పలను తొలగించి సందర్శకులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చుసుకోవాలని పురపాలక పరిశీలనాధికారి గుత్త వెంకట్రాంరెడ్డి అన్నారు. సోమవారం వేకువ జామున పురపాలక కార్మికుల హజరు పట్టిక పరిశీలించి అవసరాలను ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య కార్మికులు క్రమం తప్పకుండా విధులకు హజరు కావాలని సూచించారు. పారుశుద్ధ్య పనులను పర్యవేక్షించి రహదారులు మురికి కాలువలు శుభ్రంగా ఉంచాలని తెలిపారు. కార్యక్రమంలో కార్మికులు ప్రజలు పాల్గోన్నారు.

సూర్య



# అర్హులైన వారందరికీ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇస్తుంది

## జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు



కోదాడ, మేజర్‌న్యూస్ : గత 11 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు లేక ఎంతో మంది ఇబ్బంది పడ్డారని ప్రస్తా ప్రభుత్వం అర్హులైన వారందరి దగ్గర నుండి దరఖాస్తుల తీసుకొని ప్రతి ఒక్కరికి కార్డులు అందిస్తుందని జిల్లా అదనం కలెక్టర్ రాంబాబు తెలిపారు. మంగళవారం కోదాడ పట్టణంలోని ఆర్‌ఎస్పీ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కోదాడ మండలంలోని గుడిబండతో పాటు పలు గ్రామాల లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అర్హులయిండి ప్రస్తుతం ఎవరికైనా కార్డు రాకపోతే మళ్లీ దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. కొత్త రేషన్ కార్డులతో పాటు గతంలో రేషన్ కార్డులలో పేర్లు లేని వారి పేర్లను సైతం చేర్చడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీవో సూర్యనారాయణ, తాసిల్దార్ వాజిద్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వరప్రసాద్ రెడ్డి, అదే విధంగా పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు




సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్సై సాయి రాం ఒక ప్రకటనలో హెచ్చరించారు. సోమవారం సాయంత్రం సూర్యాపేట పట్టణంలోని పలు ప్రాంతాలలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వాహనాలు తనిఖీలు చేపట్టగా మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ 8 మంది పట్టుబడినట్లు ఎస్సై తెలిపారు. మంగళవారం వారిని డ్రంగ్ అండ్ డ్రైవ్ కేసులో కోర్టులో హాజరుపరచగా ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి ఒకరికి ఒక రోజు జైలు శిక్ష, 2వేల రూపాయల జరిమానా, మిగిలిన ఏడుగురికి కలిపి రూ.6,500 జరిమానా విధించినట్లు ఆయన వివరించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడే వారికి చాలానాలు విధించడంతోపాటు కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# భువనగిరి మున్సిపల్ ఆధ్వర్యంలో భువన్ సర్వే

## - కమిషనర్ రామలింగం



భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల కార్యక్రమంలో భాగంగా నేడు 57వ రోజు అయినందున భువనగిరి పురపాలక సంఘంలో మున్సిపల్ కమిషనర్ జి.రామలింగం వివిధ వార్డులలో పర్యటించి, ఈ క్రింద తెలిపిన వివిధ పనులను చేపట్టడం జరిగింది అని తెలిపారు. వార్డు వార్డులో అనగా వార్డు నెం. 2, 4, 5, 7, 18లలో యందు తడి చెత్త అనగానేమి పొడి చెత్త అనగానేమి వివరముగా ప్రతి గృహిణికి వివరించి మరియు పారిశుధ్య వాహనానికి ఏ విధంగా అందించాలో వారికి వివరంగా వివరించడం జరిగింది అని తెలిపారు.ప్రతిరోజు క్రమం తప్పకుండా దోమల నివారణకై ఇట్టి వార్డులలో స్ప్రే చేయించడం మరియు నిల్వ ఉన్న నీటి గుంతలలో ఆయిల్ బాల్స్ వేయడం జరుగుతుంది అని తెలిపారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి పిచ్చి మొక్కలను, చెత్తాచెదారమును శుభ్రం చేయడం జరుగుతుంది అని తెలిపారు. దోమల నివారణకై నిల్వ ఉన్న నీటి పాత్రలను, నీటి గోళాలను, టైర్లు ట్యూబులు మరియు ఇతర పరిసరాలలో ఉన్నటువంటి నీటిని శుభ్రం చేయడం జరిగింది అని అన్నారు. కమర్షియల్ అసెస్మెంట్ కలిగి యుండి ట్రేడ్ లైసెన్స్ లేని వాటిని గుర్తించి అటు గుర్తించిన వాటికి వెంటనే జరుగుతున్నది తెలిపారు. అదేవిధంగా భువన్ సర్వే కార్యక్రమంలో భాగంగా అండర్ అస్సెస్డ్ వాటిని గుర్తించి వాటి యొక్క కొలతలు తీసుకుని భువన్ సాటిలైట్ యాప్ ద్వారా ఆన్లైన్ చేయొచ్చు పన్నులు విధించడం జరుగుతుంది అని తెలిపారు. ఇటి కార్యక్రమంలో రెవెన్యూ అధికారి, రెవెన్యూ ఇన్స్ పెక్టర్స్, శానిటరి ఇన్స్పెక్టర్, వార్డు ఆదికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పైలాన్ పార్క్‌లో నాగుల పంచమి వేడుకలు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని పైలాన్ పార్క్‌లో నాగుల పంచమి సందర్భంగా మాజి వార్డు కౌన్సిలర్ కామిశెట్టి శైలజా-భాస్కర్ దంపతులచే నాగదేవతకు అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కావ్య, వాణి, శ్రీజ, భవాని, సబిత, అనుష, నిరూప, కె సుజాత, కె నవీన్ కుమార్, జి అంజనేయ చారి, పి ముత్యాలు, కె సాయి లక్ష్మి మహిళా భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పటల్‌ను 30 పడకలుగా మార్చి

# సీజనల్ వ్యాధులను అరికట్టాలని ధర్నా




నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు కల్పించి 30 పడకల ఆసుపత్రిగా మార్చి, సీజనల్ వ్యాధులను అరికట్టాలని ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని మెడికల్ క్యాంపులు నిర్వహించాలని కోరుతూ ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో మండల వైద్యాధికారి కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించి వైద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పివైఎల్ జిల్లా కోశాధికారి బండి రవి, పిడిఎస్ యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్‌లు మాట్లాడుతూ వర్షాలు ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధులతో గ్రామాలలో టైఫాయిడ్, మలేరియా జ్వరాలు తదితర అంటువ్యాధులతో ప్రజల అవస్థలు పడుతున్నారని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ హస్పటల్ పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, దీనితో ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తూ లక్షల రూపాయలు ఖర్చు చేసుకుంటున్నారని అయినా ప్రాణాలు నిలబడటం లేదని, ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ హాస్పిటల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచి,30 పడకల ఆసుపత్రిగా మార్చాలని, అదనపు డాక్టర్లను నియమించి, 24 గంటలు వైద్య సదుపాయం అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, మండల ఆస్పత్రిలో రాత్రిపూట నైట్ వాచ్‌మెన్‌ను నియమించాలని, రాత్రిపూట స్టాఫ్ నర్స్ ఉండాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ నాయకులు పులుసు మహేష్, పంతం శ్రీను, గడ్డం పాపయ్య, రవి, వెంకన్న, శృతి, హాసన్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు దాసరి శ్రీనివాస్, ఐఎఫ్‌టియు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వమా ఎక్కడ 4000, 6000 పెన్షన్లు : బిగిద్దె రాజేష్

భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ : ఆగస్టు 13న పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగే వృద్ధుల వితంతువుల వికలాంగుల, ఇతర సామాజిక పింఛన్ దారుల మహా గర్జన సదస్సుకు భువనగిరి జిల్లా నుంచి లక్షలాదిగా తరలిరావాలని భువనగిరి మండలం నందనం గ్రామ చేయూత పింఛన్ దారుల సమావేశంలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ విజ్ఞప్తి ఆగస్టు 13 లోగ పింఛన్లు పెంచకుంటే హస్తం పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అంతం చేసేలా ఉద్యమిస్తామని వెల్లడి. ఆగస్టు 13న పద్మశ్రీ అవార్డు గ్రహీత మాదిక రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కేంద్రంగా ఎల్బీ స్టేడియంలో జరిగే వృద్ధుల వితంతువుల వికలాంగుల గీతా కార్మికుల బీడీ కార్మికుల ఒంటరి మహిళల మరియు ఇతర సామాజిక పింఛన్ దారుల పెన్షన్ పెంపుకై జరిగే చేయూత పెన్షన్ దారుల మహా గర్జన సదస్సుకు భువనగిరి జిల్లా నుంచి లక్షలాదిగా చేయూత పెన్షన్ దారులు తరలి రావాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం భువనగిరి మండలం నందనం గ్రామంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు అధ్యక్షతన నిర్వహించిన చేయూత పింఛన్ దారుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయంలో అనేక సభల్లో అనేక వేదికల్లో తన కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లోను అధికారంలోకి వచ్చిన నెల నుంచే రాష్ట్రంలో వృద్ధుల వితంతువుల, గీతా కార్మికుల, బీడీ కార్మికుల ఒంటరి మహిళల, చేనేత కార్మికుల, ఇతర సామాజిక పింఛన్లను 4000 వేలకు పెంచుతామని, వికలాంగుల పెన్షన్లను



6000 పెంచుతామని చెప్పి, పెన్షన్ దారుల ఓట్లను కొల్లగొట్టి అధికారం చేపట్టిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 20 నెలలు పూర్తయిన పింఛన్ దారులకు ఇచ్చిన హామీ మేరకు నేటికీ పింఛన్లు పెంచకపోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని, ముఖ్యంగా సమాజంలో అట్టడుగున ఉండి దుర్భర జీవితాలు గడుపుతున్న వికలాంగులకు తమ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 6000 పింఛన్ ఇవ్వడంతో పాటు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమంతవంతంగా అమలు చేస్తామని, రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని, రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా గుర్తించి ప్రత్యేక అధికారులను నియమిస్తామని హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం 20 నెలల తన పరిపాలనలో వికలాంగుల సమాజానికి ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చక పోగా రాష్ట్రంలో నూతన పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న పెన్షన్ దారులకు సైతం కొత్త పింఛన్లు మంజూరు చేయకుండా గత ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన పింఛన్లనే ఇస్తూ తమ కాంగ్రెస్ పాలన ప్రజల పాలన ప్రజాపాలన అంటూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న తీరు నిరసిస్తూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చడంతో పాటు వృద్ధులు, వితంతువులు, గీతా కార్మికులు, బీడీ కార్మికులు, చేనేత కార్మికులకు, ఇతర సామాజిక పింఛన్ దారులకు ఇచ్చిన హామీ మేరకు తక్షణమే పింఛన్లు పెంచాలని వికలాంగుల ఆత్మ బంధువు, ఆరోగ్యశ్రీ స్ఫూర్తిదాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఆగస్టు 13న రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించే వికలాంగుల, చేయూత పింఛన్దారుల మహాగర్జన సదస్సుకు భువనగిరి జిల్లా నుంచి చేయూత పెన్షన్ దారులు లక్షలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి, ఈదయ్య బాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం ఖాసీం, భువనగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బా రామకృష్ణ మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కో ఇంచార్జ్ పల్లెల సుధాకర్, మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయక కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, ఎమ్మెస్ఎఫ్ నాయకులు బిర్రు దినేష్ మాదిగ, వికలాంగుల సంఘం మహిళ నాయకురాలు మంగమ్మ, పలువురు వృద్ధులు, వితంతువులు, గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.